


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 26 అక్టోబర్ 2025 | పేజీలు : 04





# పారిశ్రామికవేత్తలు తరలిరండి

## - మౌలిక సదుపాయాలకై రూ.7 కోట్ల విడుదల : మంత్రి సవిత

**పెనుకొండ అక్టోబర్ 25 ప్రభాతవార్త**

చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు పారిశ్రామికవేత్తలు తరలి రావాలని వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. శనివారంపెనుకొండ మండలం లోని షిప్ ఫారం సమీపంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కులో రూ.7 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పనకు శనివారం ఆమె భూమి పూజ చేశారు. తదనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకెళ్ల డానికి సీఎం చంద్రబాబు రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. దేశ విదేశాలకు తిరిగి ఏపీలో పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి ఫలితంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి తరలొస్తున్నాయన్నారు. ఇందుకు ఉదాహరణ విశాఖలో రూ.లక్షా 33 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందమేనన్నారు. కేవలం పెద్ద పరిశ్రమల ఏర్పాటుతోనే సరిపెట్టకుండా రాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు సైతం ప్రోత్సా హిస్తున్నారన్నారుయువత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సకాలంలో అనుమతు లిస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. అన్ని నియోజక వర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తోందన్నారు. పెనుకొండలో 68 ఎకరాల్లో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మొదటి విడతగా 20 ఎకరాల్లో రోడ్లు, కాలువలు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయల కల్పనకు రూ.7 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు కేవలం 21 రోజుల్లోనే అన్ని రకాల అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. ఎంఎస్ఎంఈ పార్కులో పెట్టుబడిదారులకు ప్రభుత్వం భూములు కేటాయిస్తుందన్నారు. తమకు కేటాయించిన స్థలాల్లో రెండేళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు యువత ముందుకు రావాలని, ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో పారిశ్రామికీకరణతో పాటు యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలోతహసిల్దార్ స్వాతి పలువురు అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నేడు రాచానపల్లి సమీపంలో సాయినాథ్ ఇన్స్యుస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస (సిమ్స్) ప్రారంభం



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సిమ్స్ ఆస్పత్రి



అధునాతన రీతిలో ఏర్పాటుచేసిన పడకల వార్డు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో రాయలసీమ స్థాయిలో కార్పొరేట్ హంగులతో అనంత ఆరోగ్య మకుటంగా సాయినాథ ఇన్స్యుస్ట్యూట్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సిద్ధమైందని సిమ్స్ఖ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు తెలిపారు. 26 ఆదివారం ఆసుపత్రిని లాంధనంగా ప్రారంభిస్తున్నట్లు ఆసుపత్రి డైరక్టరు డాక్టర్ స్వరూపరెడ్డి, డాక్టర్ అశ్వరరెడ్డి, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ సునీత, డాక్టర్ అరకాల సంజనారెడ్డి,డాక్టర్ అభినవ్ రెడ్డి , డాక్టర్ ప్రణీతీ, వసంత లక్ష్మి, చెన్న కృష్ణా రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ స్థాయిలో కార్పొరేట్, హంగులతో సామాన్యులకు సైతం నాణ్యమైన వైద్యం అందించే దిశలో సిమ్స్ రూపొందించబడిందన్నారు. ఒకటిన్నర ఎకరాలో నాలుగు అంతస్తులలో 300 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్గా సిమ్స్ ,ప్రజలకుఅందుబాటులోకి రానుందన్నారు.ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో 8 మాడ్యులర్ లామినార్ తో ఆపరేషన్ థియేటర్లు 100 పడకల ఐసియు సౌకర్యం, 20 పడకల నియోనాటల్, మరియు పీడియాటిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అందుబాటులో ఉంతయా న్నారు. 20కు పైగా వైద్య శస్త్రచికిత్స, సూపర్ స్పెషాలిటీ సేవలు, ప్రపంచ స్థాయి డయాగ్నోస్టిక్ సేవలు, సీమెన్స్ 1.5 టిఎంఆర్ఐ, 128 ఫైస్ సిటీ, అధునాతన క్యాత్ ల్యాబ్,సౌకర్యాలుఅందుబాటులో ఉన్నాయన్నారు. పూర్తిస్థాయి డబ్యూహెచ్ నిబంధనల ప్రకారము క్షేత్రస్థాయిలో నాణ్యమైన నిర్మాణాత్మక వైద్య సేవలు అందించేందుకు పూర్తి యాజమాన్యం వైద్యుల పర్యవేక్షణ ఉంటుండన్నారు.

రాయలసీమలో ఎక్కడా లేని మొట్టమొదటిసారిగా నియోటిక్ సర్వీసు రోగికి ఆత్యవసర వేగవంతమైన వైద్య సేవలను పరిచయం చేస్తున్నట్లు చెప్పారు. ప్రసూతి, గైనకాలజీ, న్యూరో సర్జరి, న్యూరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరి, ఆర్థోపెడిక్స్, నెఫ్రాలజీ, యురాలజీ, ఇఎస్టి, క్రిటికల్ కేర్, ఇన్టెన్సివ్ కేర్ యూనిట్, ఎమర్జెన్సీ మెడిసిన్, పీడియాట్రిక్స్, రేడియాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ, పల్మనాలజీ, ఫిజియోథెరపీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసుపత్రిని ఈనెల 26 ఆదివారం ప్రారంభిస్తున్నామన్నారు. ఆసుపత్రి ప్రారంభో త్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి సత్య కుమార్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఎంపీలు బి కే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, నందమూరి బాలకృష్ణ, కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకటప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుపాటి ప్రసాద్, బండారు.శ్రావణి,సురేంద్రబాబు, అస్మిత్ రెడ్డి, పల్లె సింధూర, శివరామిరెడ్డి, మంగమ్మ, బోయ గిరిజమ్మ టీసీ వరుణ్ హాజరవుతున్నట్లు చెప్పారు. అనంతలో నిర్మాణాత్మకమైన ప్రమాణాలతో ముందుకు వస్తున్న సిమ్స్ అత్యాధునిక ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని ప్రజలు ఆదరించాలని ఈసందర్భంగా డైరక్టర్లు కోరారు.






# భారీ వర్షాలకు కంది, మొక్కజొన్న పంటలకు భారీ నష్టం..!

## -వేల హెక్టార్లలో పూత రాలిపోయిన కంది పంట -ఆరబెట్టిన మొక్కజొన్న పంట తడిసిపోయి మొలకలు -ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న బాధిత రైతులు



మొక్కజొన్న పంటను ఆరబెట్టుకొంటున్న రైతులు

మొలకలొచ్చిన మొక్కజొన్న

**ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో నాలుగు రోజులపాటు కురిసిన భారీ వర్షాలకు కంది, మొక్కజొన్న పంటలకు భారీ నష్టం సంభవించింది. పూత, కాయ దశలోవున్న కంది పంట పూత రాలిపోగా దిగుబడులపై తీవ్ర ప్రభావం పడనుంది. పంట తొలగించి ఆరబెట్టిన మొక్కజొన్న పంట పూర్తిగా తడిసిపోయి మొలకలు రావడంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. మరో వాయుగుండం ఏర్పడి రాబోయే మరో 4 రోజులపాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే...

ఖరీఫ్ పంట కాలంలో ఈ ఏడాది వ్యవసాయశాఖ ఉరవకొండ డివిజన్‌లోని ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్లు, విడపనకల్లు మండలాల్లో 40,000 హెక్టార్లలో

మిగతా 4లో...

# పొజిషన్ సర్టిఫికెట్లు త్వరగా వచ్చేలా చూడండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- వచ్చే నెల 5లోగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ సర్వే పూర్తి చేయాలి
- హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- గృహ నిర్మాణ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే
- ఇళ్లు నిర్మించుకోని వారికి పట్టాలు రద్దు అంశంపై చర్చ

**రాప్తాడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

స్వంత స్థలము కలిగివుండి ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించుకునే వారికి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. దీనిపై తహసీల్దార్లు వేగంగా స్పందించి పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని ఆమె ఆదేశించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖపై ఎమ్మెల్యే పరిటాల సునీత సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల గృహ నిర్మాణ శాఖ పి.డిలు, ఈ.ఈలు డి.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ వెరిఫికేషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, బి.ఎల్.సి. హౌసింగ్ కార్యక్రమం, ఎన్టీఆర్ హౌసింగ్ 2016 నుండి 2019 వరకు పెండింగ్ లో ఉన్న ఇళ్లను మొబైల్ యాప్‌లో సర్వే చేయటం, 2021 నుంచి 2024 వరకు మంజూరై పూర్తైనవి, ఇంకా పనులు జరుగుతున్నవి, అసలు ఇళ్లే నిర్మించుకోని వారు ఎంత మంది ఉన్నారు వంటి అంశాల గురించి చర్చించారు. ప్రస్తుతం హౌసింగ్ విభాగంలో సర్వే జరుగుతున్న విషయంపై ప్రధానంగా చర్చించారు. ఇందులో తహసీల్దార్ల నుంచి పొజిషన్ సర్టిఫికెట్ ఆలస్యమవుతోందని కొందరు అధికారులు చెప్పారు. ఈ సమస్యను రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్తామని, ఆన్ లైన్‌లో సర్టిఫికెట్ త్వరగా వచ్చేలా చూస్తామన్నారు. సర్వే విషయంలో సచివాలయ సిబ్బంది వేగంగా పని చేసేలా ఎంపీడీఓలు, రెవెన్యూ, హౌసింగ్ విభాగం అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. నవంబర్ 5వ తేదీలోగా సర్వే పూర్తి కావాలన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి పట్టాలు తీసుకున్నా.. ఇప్పటి వరకు ఇళ్లు నిర్మించుకోని వారి వివరాల గురించి ఆరా తీశారు. ఈ పట్టాలు

మిగతా 4లో...

# పాపంపేట భూములను కబ్జా కోరుల నుంచి కాపాడండి

## - ఆర్డీవోకు సిపిఐ నేతలు వినతి



అనంతపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులు , కార్యకర్తలు

**అనంతపురం, అక్టోబర్ 26, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం శివారులో పాపంపేట పరిధి లో 932 ఎకరాల సోత్రియం భూములను కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో కొంతమంది కబ్జాదారులు కొట్టేయాలని చూస్తున్నారు అని వారి నుంచి కాపాడాలని సిపిఐ జిల్లా నేతలు శనివారం నగరంలో ధర్నా నిర్వహించి అనంతపురం ఆర్డీవో ని కలిసి వినతి పత్రం సమర్పించారు. పదివేల కోట్ల రూపాయిలు విలువ చేసే ఆ భూములను కొంతమంది రెవెన్యూ అధికారులు, రిజిస్ట్రేషన్ అధికారులు అండదండలతో జిపిఏ సృష్టించి భూములను కాజేయాలని చూస్తున్నారని, పేద,మధ్యతరగతి వర్గాల కడుపు కొట్టాలని సిపిఐ నేతలు వెల్లడించారు. 80 ఏళ్ల తర్వాత పాపంపేట భూములు మావి అంటూ బెదిరిస్తున్నారని, స్థలాలు మావి అంటూ బోర్డులు పెట్టడం వల్ల పాపంపేట కాలనీవాసులలో భయాలు నెలకొన్నాయని సిపిఐ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. గత ఏడాది పాపంపేట భూములకు వారసుడని చెప్పు కొంటున్న రాచూరి వెంకట కిరణ్ నుంచి శ్రీరాములు, వెంకట్ చౌదరిలు జీపీఏలు సృష్టించారని వారు వెల్లడించారు. ఈ సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కబ్జాదారుల నుంచి పాపంపేట ప్రజలను కాపాడాలని సిపిఐ నాయకులు ఆర్డీవోకు విజ్ఞప్తి చేశారు. అనంతపురం ఆర్డీవో వివరణ.. పాపంపేట భూములను చట్ట భద్ధంగా కాపాడు తామని,అప్రాంతలో పర్యటించి భాదితులకు భరోసా కల్పించి న్యాయం చేస్తామన్నారు. పొజిషన్ సర్టిఫికెట్స్ ఇచ్చిన సర్వేయర్ డిప్యూటీ యం.ఆర్.ఓ లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు సి.మల్లికార్జున జె.రాజారెడ్డి నగర కార్యదర్శి ఎన్. శ్రీ రాములు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ ఏ. పద్మావతి జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య బి.రమణ ఎస్.రాజేష్ యం.రమేష్ పార్వతి ప్రసాద్ నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు,లోకసత్తా జిల్లా అధ్యక్షులు వేలూరు అశోక్ రూరల్మండ లకార్యదర్శి నరేష్ సహాయ కార్యదర్శి దుర్గా ప్రసాద్ , పాపంపేట భూముల పరిరక్షణ కమిటీ నాయకులు ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# గ్రామీణాభివృద్ధి మా ధ్యేయం : సత్యకుమార్ యాదవ్

## పత్యాపురం - పత్యాపురం తండా బిటి రోడ్డును ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

## స్వాతంత్రం తర్వాత పత్యాపురం తండాకు తొలి రహదారి, అభివృద్ధి అనేది హామీ కాదు ఆచరణలో చేసి చూపిస్తున్నాం: మంత్రి



బీటీ రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి సత్యకుమార్

**బత్తలపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని డి. చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు నిర్మించిన కొత్త బిటి రోడ్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శనివారం ఘనంగా ప్రారంభించారు. శనివారం గ్రామానికి విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చినప్పటినుండి రహదారి లేక ఇబ్బందులు పడుతున్న పత్యాపురం, పత్యాపురం తండా ప్రజల అవసరాల నిమిత్తం ఈ బిటి రహదారి నిర్మించి, ప్రజల వినియోగానికి అందించడం నాకు ఆనందంగా ఉందని,ఈ రహదారి మొత్తం పొడవు 1060 మీటర్లు ఉండగా, రూ. 85.00 లక్షల అంచనా వ్యయంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయబడిందన్నారు. పత్యాపురం గ్రామం నుండి పత్యాపురం తండా వరకు ఈ బిటి రహదారి చాలా కాలంగా గ్రామ ప్రజల ఆకాంక్షగా ఉండేది. ఇప్పుడు ఈ రహదారి నిర్మాణం పూర్తికావడంతో తండా ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయి. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతి గ్రామానికీ నాణ్యమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉంది, అని మంత్రి తెలిపారు. అదేవిధంగా గ్రామీణాభివృద్ధి అనేది మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత. ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు పంచాయతీరాజ్ శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన రహదారులు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు అందించడం మా ప్రధాన ధ్యేయం, అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సర్పంచు రమాదేవి, బిజెపి బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, టిడిపి బత్తలపల్లి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, డి. చెర్లోపల్లి నారాయణస్వామి, ఉప సర్పంచ్ సత్యం, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, మేడ సారి అశోక్, కూటమి నాయకులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాపంపేటలో ఒక్క ఇటుకను కూడా ఎవరూ కదలించలేరు



సమావేశంలో మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

- ఇది పరిటాల సునీతమ్మ వైపు నుంచి చెబుతున్న మాట.
- పులి కడుపున పులే పుడుతుంది..
- ప్రకాష్ రెడ్డి పాములా మారాడన్న శ్రీరామ్.

**అనంతపురం రూరల్,అక్టోబర్ 25 ప్రభాతవార్త :**

పాపంపేటలో ఎవ్వరూ ఒక్క ఇటుక కూడా కదిలించలేరని.. ఇది ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వైపు నుంచి ఇస్తున్న మాట అంటూ ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. గత కొన్ని రోజులుగా పాపంపేటలో భూ వివాదంపై వస్తున్న ఆరోపణల మీద ఆయన తీవ్రంగాస్పందించారు. కళ్యాణదుర్గం రోడ్డు లోని పాపంపేటలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. పాపంపేట భూ వివాదంపై ఆయన కూలంకశంగా వివరించారు. అసలు ఇక్కడ భూసమస్య గురించి తన వద్ద కూడా సరైన సమాచారం లేదని.. అధికారులతో రెండు రోజుల పాటు మాట్లాడి పూర్తి వివరాలు తెలుసుకున్నానన్నారు. వాస్తవంగా ఇక్కడ 930 ఎకరాల్లో భూ సమస్య అంటూ ప్రజల్ని భయాందోళనకు గురి చేశారన్నారు. కానీ వాస్తవంగా ఇక్కడ సమస్య ఉన్నది కేవలం 20ఎకరాల్లో మాత్రమేనన్నారు. అది కూడా కోర్టులో ఉందన్నారు. భూమి మాది అంటున్న వారు, బాధితులు ఇరు పక్షాల వారు కోర్టులో వాదనలు వినిపించారన్నారు. అయితే ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ నిరుద్యోగిగా మారిన ప్రకాష్ రెడ్డి, అతని లాంటి మరికొందరు వైసీపీ నాయకులు ఈ వివాదాన్ని సృష్టించారన్నారు. ఇటీవల ప్రకాష్ రెడ్డిని ఇన్ ఛార్జిగా కూడా తొలగిస్తారన్న ప్రచారం జరుగుతోందని.. అందుకే లేని వివాదాన్ని సృష్టించి.. జగన్ రెడ్డి దృష్టిలో పడాలని చూస్తున్నారన్నారు. మొదట ఇది 930ఎకరాల కబ్జా అన్నారని.. 10వేలు ఇళ్లు కూలుస్తున్నారని.. 10వేల కోట్లు స్కాం అంటూ ప్రచారం చేశారన్నారు. ఆ తర్వాత 300ఎకరాలన్నారు.. మొన్న 160ఎకరాలంటూ ప్రచారం చేశారన్నారు. ఇప్పుడు కేవలం 20ఎకరాల కోసమే ఇదంతా జరుగుతోందని అసలు వ్యక్తులు చెప్పారన్నారు. తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు ప్రకాష్‌రెడ్డి ఇక్కడ భయాందోళనలు సృష్టించారన్నారు. పాపంపేటలో ఒక్క ఇంటి మీద చేయి పడినా.. అది మా ఇంటి మీద పడినట్టేనని.వదంతులు ఎవరూ నమ్మవద్దని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. మీ ఇంటి జోలికి ఎవరూ రాలేరని.. మీ మీద చెయి పడాలంటే.. అది మమ్మల్ని దాటి పోవాలన్నారు. అసలు కారకుడు ప్రకాష్ రెడ్డే.మట్టి అంటించి పక్కన వారి పై వేయడంలో వైసీపీ వాళ్ళు దిట్ట అని.. అందులో భాగంగానే ప్రకాష్ రెడ్డి ఈ వివాదాన్ని తీసుకొచ్చారని శ్రీరామ్ అన్నారు. గతంలో విద్యారణ్యనగర్ లో జరిగిన వివాదం గురించి శ్రీరామ్ క్లారిటీ ఇచ్చారు. విద్యారణ్య నగర్ లో భూ సమస్య వచ్చిందని.. బాధితులంతా తన వద్దకు వస్తే.. 2కోట్లకు 4.20 ఎకరాలు వచ్చేలా చూశామన్నారు. అయితే ఆరోజు కూడా ప్రకాష్ రెడ్డి ఇలానే అడ్డం పడ్డారన్నారు. పైగా తాను ఇందులో డబ్బు తీసుకున్నట్టు ప్రచారం చేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక కొత్త వివాదాన్ని సృష్టించారన్నారు. ఇక్కడ బాధితులు ఆయన వద్దకు వెళ్తే.. భూమి నాకు రిజిస్టర్ చేయండి.. నేను చూసుకుంటా అని ప్రకాష్ రెడ్డి చెప్పిన మాట వాస్తవం కాదా అని నిలదీశారు. వారు బయట భూమి సెటిల్ చేసుకుంటామంటే.. కోర్టుకు వెళ్లమనిప్రోత్సహించారన్నారు. అక్కడ చివరకు ఇళ్లు కూల్చే వరకు వివాదాన్ని తీసుకెళ్లారన్నారు. ఇళ్ల కూల్చివేతను అడ్డుకునేందుకు తాము అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశామన్నారు. అప్పుడు కలెక్టర్, ఆర్డీఓతో పాటు అందరి అధికారులతో మాట్లాడమన్నారు. కానీ కోర్టు ఆదేశాలు ఉండటంతో కొన్ని ఇళ్లు కూల్చేవేశారన్నారు. ప్రకాష్ రెడ్డి ఈ విషయంలో అందర్నీ తప్పుదోవ పట్టించారన్నారు. వివాదాన్ని సృష్టించేది ప్రకాష్ రెడ్డే.. ఆతర్వాత దాన్ని నేనే పరిష్కరిస్తానంటూ భ్రమ కల్పించేది ఆయనేనన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఇక్కడ కాలనీలకు నీరు ఇస్తున్నామని.. రోడ్లు వేయిస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిని పక్కదోవ పట్టించడానికే ప్రకాష్ రెడ్డి ఇలాంటివి తెరపైకి తెస్తున్నారన్నారు.పులి కడుపున పులే పుడుతుంది ప్రకాష్ రెడ్డి అసలు ఈ వివాదం గురించి తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని

మిగతా 4లో...

02ATP27_02ATP27.qxd 25-10-2025 PM 11:03 Page 1



## స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్-14, 17 బాల, బాలికల బెలుగుప్ప మండల స్థాయి పోటీలు

బెలుగుప్ప, అక్టోబర్ 25 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ 2 శ్రీహరికృష్ణ

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17 బాల, బాలికల చెస్, యోగ, షటిల్ బ్యాడ్మింటన్ బెలుగుప్ప మండల స్థాయి పోటీలు, ఎంపిక లు శనివారం జరిగాయి. ఈ పోటీలకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన అంకంపల్లి, రామసాగరం, దుద్దేకుంట, బెలుగుప్ప, వెంకటాద్రి పల్లి, ప్రైవేట్ పాఠశాల సన్ రైజ్ స్కూల్ బెలుగుప్ప నుండి దాదాపుగా 70 మంది బాల, బాలికలు పాల్గొన్నారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక త్వరలోజరిగే కళ్యాణదుర్గం డివిజనల్‌పోటీలలో పాల్గొంటారు. అండర్-17 బాలుర బాడ్మింటన్‌కు కే.మనోహర్, చరణ్, యశ్వంత్ చరణ్ తేజ ఎంపిక కాగా, అండర్-14 బాలుర బ్యాడ్మింటన్ టిప్పుతేజ, సందీప్, రోహిత్, స్కంద కుమార్, వరుణ్ కుమార్‌లు ఎంపికయ్యారు. అండర్-17 బాలికల బ్యాడ్మింటన్‌కు ఎంపికైన వారు రూప, అనుశ్రీ, అమృత అండర్-14 బాలికల బ్యాడ్మింటన్‌కు ఎంపికైన వారు తనుశ్రీ, హిమబిందు, కుసుమాంజలి అండర్-17 చెస్ బాలుర విభాగంలో ఎంపికైన వారు బి.లిఖిత్ కుమార్, అస్లాం భాష యశ్వంత్, వంశి, సాయిరాం నాయక్, అండర్-14 చెస్ బాలుర విభాగంలో నందకిషోర్, ఆదర్శ రెడ్డి, యశ్వంత్ ,సంతోష్, మణికంఠ, అండర్-17 చెస్ బాలికల విభాగంలో లక్ష్మిదేవి, అండర్-14 చెస్ బాలికల విభాగంలో సుజన్య ఈ మండల స్థాయి పోటీలలో పాల్గొని ఎంపికైన వారు త్వరలో జరిగే 11 మండలాల మధ్య జరిగే కళ్యాణదుర్గం డివిజనల్ పోటీలకు అర్హత సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శ్రీహరికృష్ణ, హెచ్ఎం వెంకట ప్రసాద్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీ రుద్రన్న, సన్‌రైజెస్ స్కూల్ కరస్పాండెంట్ మారెన్న, పిడి మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, ఇతర పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు కోటప్ప, రాఘవేంద్ర, రాధాకృష్ణ, మల్లోబన్న తదితరులు పాల్గొన్నారు.

## గేమ్స్‌లో ప్రతిభ చాటిన విద్యార్థికి అభినందనలు

బెలుగుప్ప, అక్టోబర్ 25 ప్రభాతవార్త



విద్యార్థిని అభినందిస్తున్న స్కూల్ హెచ్ఎం

ఈనెల 21న అనంతపురం న్యూటౌన్ హై స్కూల్‌లో జరిగిన అండర్-17 వాలీబాల్ ఇంటర్ డివిజనల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలలో కళ్యాణదుర్గం డివిజనల్ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఈ ద్వితీయ స్థానం సాధించిన కళ్యాణదుర్గం డివిజనల్ జట్టులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్పకు చెందిన పురుషోత్తం నాయక్ పదవ తరగతి విద్యార్థి జట్టులో సభ్యుడుగా ఉండి పాల్గొన్నారు. శనివారం పురుషోత్తం నాయక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించి మెడల్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో పిడి గోపాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వేపులపర్తి పాఠశాలలో ఎయిడ్స్ పై అవగాహన

బ్రహ్మసముద్రం అక్టోబర్ 25 ప్రభాతవార్త



అవగాహన కార్యక్రమం దృశ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ వ నియంత్రణ సంస్థ, రీడ్స్ కళ్యాణదుర్గం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జెడ్. పి. హై స్కూల్ వేపులపర్తి నందు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై, టీబీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017,తిరిగి మందులు, APSACS app ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ ,అలానే చెడు వ్యసనాలకు, డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాలు చెబుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. RIDS- ప్రాజెక్ట్ మేనేజర్ మహేష్, హెడ్ మాస్టారు రోషన్ గారు,స్కూల్ సిబ్బంది,కిరణ్ కుమార్, రీడ్స్ సిబ్బంది మరియు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి 25 వేలు విరాళం

హిందూపురం టౌన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త



విరాళం అందజేస్తున్న భక్తులు

హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురం లో వెలసిన శ్రీ బాలాజీ ఆలయ అభివృద్ధికి పట్టణంలోని నానెప్ప నగర్ కు చెందిన మల్లికార్జున రెడ్డి దంపతులు శనివారం 25 వేల రూపాయలను ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు సత్యనారాయణ దాతలను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బి టి పి ప్రాజెక్ట్ జలకళ

**నీటిని విడుదల చేసిన కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు**

బ్రహ్మసముద్రం అక్టోబర్ 25 ప్రభాతవార్త



నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

మండలంలోని భైరవానితిప్ప ప్రాజెక్టుకు ఇన్ఫ్లో 1800 క్యూసెక్కులు పెరగటంతో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల మేరకు మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ప్రాజెక్ట్ రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువ వేదావతి హగరికి విడుదల చేశారు ఈ కార్యక్రమం లో బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు సుభాన్, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై కమిషనర్ కక్ష సాధింపు చర్యలు ఆపాలి

**ఎస్సీ,ఎస్టీ జేఏసీ సాకే హరి**

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 25 ప్రభాతవార్త

దళితులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న కమిషనర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు.కళ్యాణ దుర్గం పట్టణంలోని ఆర్డీటీ ఆసుపత్రి ముందు దశాబ్దాల కాలంగా హోటల్ ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న దళిత మహిళ దివ్యమ్మపై పట్టణ మున్సిపల్ కమిషనర్ కక్ష సాధిస్తూ జేసీబీతో హోటల్ ధ్వంసం చేయించడం తీవ్ర అన్యాయమని సాకే హరి విమర్శించారు దౌర్జన్య కాండను అడ్డుకోవడానికి వెళ్లిన ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ కార్యవర్గం నాయకులను పట్టణ డీఎస్పీ రవి బాబు,సీఐ హరినాథ్, ఎస్సై చిన రాయుడు సిబ్బందితో అరెస్టు చేసి పోలీస్ వాహనంలో కుందుర్పికి తరలించారు.ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ..హోటల్ వెనుక భాగంలో స్థలం ఉందంటున్న కానిస్టేబుల్ తో కమిషనర్ కుమ్మక్కై దళిత మహిళ హోటల్ ధ్వంసం చేయించారని ఈ పాపం ఊరికే పోదన్నారు.పట్టణంలో కమిషనర్ ఆగడాలకు హద్దు లేకుండా పోయాయని ఎమ్మెల్యే అండదండలతో మరింత చెలరేగడం సరికాదన్నారు.రోడ్డుకు పదుల సంఖ్యలో అంగళ్లు ఉన్నప్పటికీ దళిత మహిళనే టార్గెట్ చేసి హోటల్ కూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత మహిళ రోడ్డుకు హోటల్ నిర్వహిస్తోందని జీర్ణించుకోలేక అగ్రవర్ణాల కుట్రలో భాగంగా కుల వివక్షతతో హోటల్ ధ్వంసం చేశారని రాజకీయ పెద్దల హస్త ఉన్నట్లేని అర్థం చేసుకోవాల్సి వస్తుందన్నారు.దళిత మహిళ హోటల్ ధ్వంసంపై చట్టపరంగా న్యాయపోరాటం చేస్తామని ఎవరు ఎన్ని కుట్రలు,భయ భ్రాంతులకు గురిచేసిన భయపడే ప్రసక్తే లేదన్నారు.

## ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

కంబదూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త,



వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారుల దృశ్యం

కంబదూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు శనివారంతో ముగిసాయి. అండర్ 14,17 విభాగాల్లో కోకో ,కబడ్డీ ,వాలీబాల్, బ్యాట్మింటన్ , చెస్ ,యోగ పోటీలు జరిగాయి. ఈ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాల, బాలికలను క్రీడాకారులను జట్టుగా చేసి డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తున్నట్లు మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్ మోహన్ లు తెలిపారు. క్రీడా పోటీలు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమర్ నాథ్, పిడి లలిత పర్యవేక్షణలో జరిగాయి. పోటీల్లో పలు గ్రామాలనుంచి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గం ఆర్డిటి ఆసుపత్రి వద్ద ఆక్రమణల తొలగింపు

**- ఆక్రమణల తొలగింపులో ఉద్రిక్తత- అడ్డుకున్న సిపిఐ నేతలు , అరెస్ట్**





పట్టణములోని ఆర్డిటి ఎదురుగా ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం ,ఆక్రమణల తొలగింపు పై డిఎస్పి రవిబాబుతో చర్చిస్తున్న సిపిఐ నాయకులు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 25 ప్రభాతవార్త :



ఆందోళన చేసిన సిపిఐ నాయకులను సెట్టూరు పోలీస్ స్టేషన్ లో ఉంచిన దృశ్యం

కళ్యాణదుర్గంలో ఆర్డిటి ఆసుపత్రి ఎదురుగా ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తుతో ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్డిటి ఆసుపత్రి ఏర్పాటు అయ్యాక వందల మంది రోగులు ఆసుపత్రికి వస్తుండటంతో అక్కడ చిన్న చిన్న హోటల్లు, టీ స్టాల్స్ తో పాటు ఇతర వ్యాపారాల దుకాణాలు గెలిచాయి. దుకాణాలపైనే ఆధారపడి చాలామంది పేద మధ్యతరగతి ప్రజలు ఉపాధి పొందుతున్నారు. అయితే ఆక్రమణ తొలగింపు కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. చాలా సంవత్సరాలుగా తాము దుకాణాలు పెట్టుకుని జీవనోపాధి పొందుతున్నామని, తమ దుకాణాలను ఎలా తొలగిస్తారని పలువురు అడ్డుకునే ప్రయత్నం చేశారు. శనివారం ఉదయం 6 గంటలకే మున్సిపాలిటీ అధికారులు, పోలీసు అధికారులు కలిసి ఆర్డిటి ఆసుపత్రి ప్రహరీ గోడకు అనుకుని ఉన్న వాటితో పాటు, ఎదురుగా ఉన్న దుకాణాలను తొలగించేందుకు సన్నద్ధమయ్యారు. పేదలు వేసుకున్న దుకాణాలను ఎలా తొలగిస్తారటూ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ , పట్టణ కార్యదర్శి ఓంకార్, సహాయ కార్యదర్శి సలా ఉద్దీన్, బుడెన్ , నరసింహులు, తదితరులు అడ్డుకున్నారు. డిఎస్పి రవిబాబుతో వాగ్వాదానికి దిగారు . మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ వా దోప వాదాలకు దిగారు. పలుమార్లు చర్చించినా ఫలితం లేకపోవడంతో ధర్నాకు దిగారు. దీంతో ఆక్రమణ తొలగింపు విధులకు అడ్డుతగులు తున్నారని సిపిఐ నేతలను అరెస్టు చేసి శెట్టూరు పోలీస్ స్టేషన్కు తరలించారు. మధ్యాహ్నం 3 గంటల దాకా అక్కడే ఉంచారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం ఉండడంతో ఇక్కడికి వచ్చిన జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి సిపిఐ నేతలను అరెస్టు చేశారని తెలుసుకుని డీఎస్పీ కార్యాలయం వద్దకు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నరసింహులు, మండల కార్యదర్శి ఆంజనేయులు, బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్, వెంకటేశులు, తిమ్మరాయుడు తదితరులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఎర్రజెండాలు పట్టుకుని పోలీసుల పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలుచేశారు. డిఎస్పి రవిబాబు, సీఐ హరినాథ్ తో వాగ్వాదానికి దిగారు. శెట్టూరు పోలీస్ స్టేషన్లో ఉంచిన సిపిఐ నాయకులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పట్టణములో అన్ని ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్యలు లేకుండా పోలీసులు స్పందించాలని డిమాండ్ చేశారు. పేదల దుకాణాలను మాత్రమే తొలగించడం సరికాదన్నారు. పట్టణంలో ప్రధాన రహదారుల్లో ఆక్రమణలు చేసి భవనాలు కట్టిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం చీపి నాగులను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఇంకా ఈ ఆక్రమణల ఉద్రిక్తత కొనసాగి అవకాశం ఉంది.సిపిఐ నేతల ధర్నాతో దిగివచ్చిన డీఎస్పీ రవి బాబు పోలీస్ స్టేషన్లో ఉంచిన నాయకులను విడుదల చేసి కళ్యాణదుర్గం తీసుకొచ్చారు

## విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించాలి

డి.హిరెహాళ్ అక్టోబరు 25 ప్రభాతవార్త



విజిలెన్స్ కమిటి సమావేశాలపై మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి

జిల్లాలో అన్ని స్థాయిలలో విజిలెన్స్ కమిటీ సలహా సమావేశాలు నిర్వహించి కల్తీలు, మోసాలపై పూర్తిస్థాయిలో చర్చించాల్సిన అవసరం ఉందని జిల్లా వినియోగ దారుల సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటన ద్వారా సమాచారం విడుదల చేస్తూ సంవత్సరాలు గడిచినా నేటికీ విజిలెన్స్ కమిటీ లకు అతి గతీ లేకుండా పోయిందని వాపోయారు. ఈ నేపథ్యంలో ఆయన ఆ ప్రకటనలో పలు విషయాలపై వివరిస్తూ ఆహారపదార్థాలు, నూనె, పాలలో కల్తీ, ప్రజాపంపిణీ సరుకుల తూకాల్లో మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. మోసాలు, కల్తీలకు పాల్పడే వారి వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి రాష్ట్ర,జిల్లా, డివిజన్, మండల, గ్రామ, చౌక ధాన్యపు డిపో స్థాయిలో కూడా విజిలెన్స్ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందని ఆయన ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా సమావేశమై ప్రజాపంపిణీ వ్యవస్థలో తూకాలలో, కల్తీలలో ప్రజలకు కలుగుతున్న అన్యాయం, అసౌకర్యాలపై చర్చించి సభ్యుల సలహాలు తీసుకోవాల్సి వుంటుందన్నారు. జాతీయ ఆహార భద్రతా చట్టం 2013 ప్రకారం, ప్రతి వ్యక్తికి ఆహారం పొందే హక్కు ఉందనే విషయాలపై చర్చించాల్సిన అవసరం ఉంటుందని ఆయన ఈ సందర్భంగా సూచించారు. ఆహార సలహా సంఘాలను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో మరిన్ని అధికారాలను, బాధ్యతలను అప్పగిస్తూ, ఆహార సలహా సంఘాలను విజిలెన్స్ కమిటీలుగా మార్పుచేశారని ఆయన ప్రకటనలో తెలిపారు. నిబంధనల మేరకు మూడు నెలలకోసారి నిర్వహించాల్సిన సమావేశాలను సంవత్సరాలైనా నిర్వహించకపోవడం నిర్లక్ష్యానికి పరాకాష్టని ఆయన తెలిపారు. జిల్లాలో అన్ని స్థాయిలలో విజిలెన్స్ సలహా కమిటీ సమావేశాలను తక్షణమే నిర్వహించి, జిల్లాలో జరుగుతున్న ఆహార కల్తీపై సమాజానికి తెలియపరచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యంగా పాలలో కల్తీ, హోటళ్లలో నెలల కొద్ది నిల్వ ఉంచి వినియోగదారులకు పంపిణీ చేస్తున్న మాంసాహారం మొదలగు విషయాలపై చర్చించి, వినియోగదారులకు మెరుగైన, కల్తీ లేని మరియు ప్రజాపంపిణీలో జరుగుతున్న మోసాలపై చర్చించడానికి అన్ని స్థాయిలలో విజిలెన్స్ కమిటీ సమావేశాలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా సంయుక్త కలెక్టర్ కు ఆయన విజ్ఞప్తి చేశారు.

## గేట్లు ద్వారా నీరు విడుదల చేసిన అధికారులు, నాయకులు

గుమ్మఘట్ట అక్టోబర్ 25 ప్రభాత వార్త



నీటిని విడుదల చేస్తున్న అధికారులు, టిడిపి నాయకులు

కర్ణాటక ప్రాంతమైన ఎగువ భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా భైరవని తిప్ప ప్రాజెక్టుకు భారీగా వరదనీరు చేరాయి ప్రాజెక్ట్ సామర్థం రెండు టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 2000 క్యూసెక్కులు ఇన్ ఫ్లో 6 7 గేట్లు ద్వారా ఒక్క అడుగు సామర్థంతో 1752 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు ఇన్ఫ్లో పెరుగుతున్న కారణంగా దిగువ ప్రాంతానికి వేదవతి హగరికి నీటిని విడుదల చేశారు ప్రస్తుతం కర్ణాటకలో భారీగా వర్షాలు కురుస్తుండడంతో ఈగో నుంచి భైరవానితిప్ప ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరే అవకాశాలు ఉన్నాయి ఈ కార్యక్రమంలో గుమ్మగట్ట మండల కన్వీనర్ గిరిమల్లప్ప బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న , ప్రాజెక్ట్ చైర్మన్ కాలువ నాగరాజు ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ డిఈ గీత లక్ష్మి హరీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన లబ్ధిదారులు నూతన గృహాల కొరకు దరఖాస్తు చేసుకోండి

**- హౌసింగ్ ఏఈ.ప్రసాద్**

శెట్టూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త



హౌసింగ్ ఏఈ.ప్రసాద్

ప్రధానమంత్రి ఆవాసయోజన గ్రామీన్2.0పథకం కింద నూతన గృహాలు మంజూరు కొరకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు శ్వీకరిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ.ప్రసాద్ తెలిపారు.మండలంలోని అర్హులైన లబ్ధిదారులు స్థానిక సచివాలయాల వద్దకు వెళ్లిఇంజనీరింగ్ అసిస్టెంట్ తో గృహాల మంజూరు కొరకు కావాల్సిన ధ్రువీకరణ పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.అందజేయాల్సినవి ఏవనగా1)లబ్ధిదారుని మరియు జీవిత భాగస్వామి యొక్క ఆధార్ కార్డులు 2)బియ్యంకార్డు 3)బ్యాంక్ ఖాతా(ఆధార్ లింక్) 4)కుల ధ్రువీకరణ పత్రం 5)ఆదాయ ధ్రువీకరణ పత్రం 6)ఆన్ లైన్ భూమి పత్రం /ఆన్ లైన్ పొజిషన్ సర్టిఫికెట్ 7)జాబ్ కార్డు వీటిని సమర్పించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## ప్రమాదం అంచున... పెన్నా నది వంతెన

కంబదూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త



పెన్నా నది వంతెన పై ఏర్పడిన గుంతల దృశ్యం

కంబదూరు మండలం నూతిమడుగు గ్రామ సమీపంలో ప్రవహించే పెన్నా నదిపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా మారింది. వర్షాల కారణంగా వంతెన రోడ్డు పై నెర్రలు చీలీ పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. పలుచోట్ల వంతెన రోడ్డు భారీగా కోతకు గురి కావడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వంతెన పై వాహనాల్లో రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ వంతెన పై ప్రతిరోజు వందలాది ప్రయాణిస్తుండటంతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో అని స్థానికులు ,ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పెన్నా నది ప్రవాహం పెరిగితే వంతెన పై నిర్మించిన రోడ్డు మరింత శిథిలమయ్యే అవకాశం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నూతిమడుగులోని పెన్నా నది వంతెనకు మరమ్మత్తుల పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలు కలిగిన వంతెన రోడ్డుపై ప్రవహిస్తున్న వాహనం



వంతెనపై రోడ్డుపై నెర్రలు చీలిన దృశ్యం

## రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసాపురంలో వైఎస్సార్‌సీపీ రచ్చబండ

**-మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ**

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త



రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్



మెడికల్ కళాశాలలకు వ్యతిరేకంగా నెరమెట్లలో సంతకాలు సేకరిస్తున్న దృశ్యం

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ విధానం ద్వారా ప్రైవేటుకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఉరవకొండ మండల వరిధిలోని రాయంపల్లి, నెరమెట్ల, వ్యాసాపురం గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శనివారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించింది. వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమంలో భాగంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా రాయంపల్లి సర్పంచ్ జి.సుజాత, పార్టీ రూరల్ మండల అధ్యక్షులు జి.ఎర్రిస్వామిరెడ్డి, నెరమెట్ల సర్పంచ్ బి.యోగేంద్రరెడ్డి, వ్యాసాపురం ఎంపీటీసీ సునీతమ్మ, పార్టీ నాయకులు ఉలిగప్పల ఆధ్వర్యంలో ప్రజల నుండి సంతకాలను సేకరించగా రూరల్ మండల పరిశీలకులు గంగాధర్, డిష్ సురేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి 17 మెడికల్ కళాశాలల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో 5 కళాశాలలు ప్రారంభంకాగా అందులో విద్యార్థులు ద్వితీయ సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈ ఏడాది కనీసం 10 కాలేజీల్లో తరగతులు ప్రారంభం కావాల్సి ఉండగా దురుద్దేశంతో ప్రభుత్వం వాటిని నిర్వీర్యం చేసిందన్నారు. పైగా పీపీపీ విధానం అంటూ మెడికల్ కళాశాలలను ప్రైవేటుకు అప్పగించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఇప్పుడు దీన్ని అడ్డుకోకపోతే రాష్ట్రం తీవ్రంగా నష్టపోయి ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని వైఎస్సార్‌సీపీ ప్రజా ఉద్యమం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్‌కుమార్, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్, ఎంపీటీసీ ఈశ్వర్‌బాబు, నాయకులు షేక్షానుపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

గుత్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త



మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్

రైతులు సాగుచేసిన పత్తిని కొనుగోలు చేసేందుకు భారతీయ పత్తి సంస్థ (సిసిఐ) ద్వారా గుత్తి మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహ్మద్ తెలిపారు. పింజ పొడవును బట్టి మద్దతు ధర నిర్ణయించడం జరిగిందన్నారు. 29.59-30.50 మిమీ పింజకు క్వింటాలు 8110 రూపాయలు, అదేవిధంగా 27.50-28.50 మిమీ పింజకు క్వింటాలుకు 8010 రూపాయల ధర నిర్ణయించడం జరిగిందన్నారు. తేమ శాతం 8 నుండి 12 శాతం మాత్రమే ఉండాలన్నారు. 12 శాతం కంటే ఎక్కువ తేమ ఉన్న పత్తిని కొనుగోలు చేయరన్నారు. 8 శాతం నుండి 12 శాతంలోపు ప్రతి ఒక్క శాతానికి ఒక శాతం మద్దతు ధర తగ్గించడం జరుగుతుందన్నారు. రైతులకు వారి ఆధార్ మరియు బ్యాంకు ఖాతా లింక్ అయిన ఖాతాకు మాత్రమే డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా పత్తి కొనుగోలు కేంద్రంలో తమ పత్తిని అమ్మి మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వారి వివరాలను నమోదు చేసి స్లాట్ బుకింగ్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలన్నారు. పత్తి కొనుగోలు తేదీలను ఉన్నతాధికారులు త్వరలో వెల్లడిస్తారని ఆయన తెలిపారు.

## ఈశ్వర్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన వైకాపా నాయకులు

**-తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు**

**-యల్లారెడ్డి కుటుంబ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలి**

**-పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నైరుతిరెడ్డి

గుంతకల్లు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ వ్యాఖ్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘాటుగా స్పందించారు. రెండు రోజుల క్రితం ఈశ్వర్ గుత్తి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వైవిఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా తప్పు పట్టారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్‌కుమార్‌యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల నాగేశ్వరరావు, గుంతకల్లు మండల కన్వీనర్ రాము, గుత్తి మాజీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం నాయకులు సాయిపోగు వీరేష్, వాల్మీకి తిమ్మప్ప, బిసి సెల్ నాయకులు రంగనాయకులు మాట్లాడుతూ ఈశ్వర్ తాటాకు చప్పుళ్లకు వైకాపా నాయకులు భయపడేది లేదన్నారు. వారు చేసే తప్పులను ఎండగడుతూనే ఉంటామన్నారు. ఆయన భయపెడితే భయపడడానికి ఇది సామంత రాజుల రాజ్యం కాదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి మాట్లాడే స్వేచ్ఛ ఉంటుందన్నారు. వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదన్న ఈశ్వర్ వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. తమ హయాంలో జరిగిన అభివృద్ధిపై ఎప్పుడైనా ఎక్కడికైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే 16 నెలల కాలంలో ఏ ఒక్క అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. తమ నాయకుడు వైవిఆర్ కష్టపడి సోలార్ ప్రాజెక్టును తీసుకొస్తే ఎమ్మెల్యే కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. మంచిగా మాట్లాడితే ప్రజలు లీడర్‌ని చేస్తారని, ఇష్టానుసారంగా మాట్లాడితే జోకర్‌ని చేస్తారని ఈ విషయాన్ని ఈశ్వర్ గుర్తించాలన్నారు. యల్లారెడ్డి కుటుంబం దానధర్మాలకు పెట్టింది పేరని, వారి కుటుంబ చరిత్ర తెలుసుకొని మాట్లాడితే మంచిదన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. నాయకుడిగా ఎదిగేటప్పుడు పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఖలీల్, కౌన్సిలర్లు లింగన్న, సుమో బాష, జెసిబి చాంద్, నాయకులు బాబురావు, తిక్కస్వామి, గోవిందునాయక్, పాటిల్ జయరామిరెడ్డి, అబ్దుల్‌బాసిద్, వంశీయాదవ్, మౌలా, షాబుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# 2 వారాల్లో టిడ్కో ఇళ్ల పనులు పునఃప్రారంభం కావాలి

- మార్చి చివరి నాటికి వీలైనన్ని ఇళ్లు సిద్ధం చేయాలి
- అధికారులకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశం



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం అక్టోబర్ 25 ప్రభాతవా ర్త**

2వారాల్లోపు అనంతపురం నగర శివారులోని చిన్మయనగర్ వద్ద టిడ్కో ఇళ్ల నిర్మాణ పనులు పునఃప్రారంభం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. అనంతపురంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు శనివారం హౌసింగ్, డిడ్కో, మున్సిపల్, పబ్లిక్ హెల్త్ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల టిడ్కో ఇళ్లను పరిశీలించిన అక్కడున్న పరిస్థితుల గురించి అధికారులతో చర్చించారు. ఇప్పటికే 34 బ్లాక్స్ లో పూర్తి స్థాయిలో నిర్మాణాలు జరిగినట్టు చెప్పారు. కాంట్రాక్టర్లు ఇంకా పనులు ప్రారంభించడం ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ఆరా తీశారు. వచ్చే రెండు వారాల్లోపు కచ్చితంగా పనులు ప్రారంభం కావాలన్నారు. మార్చి చివరి నాటికి వీలైనన్ని ఎక్కువ ఇళ్లు పూర్తి కావాలన్నారు. ఇప్పటికే లబ్ధిదారులు చాలా నష్టపోయారని.. ఇంకా ఆలస్యం సరికాదన్నారు. సబ్ స్టేషన్ లు, ఎలక్ట్రికల్ పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు సిద్ధం చేయాలన్నారు. అదే సమయంలో సీసీ రోడ్స్, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలపై దృష్టి సారించాలన్నారు. మరోవైపు అమృత్ 2.0 స్కీం కింద నగరంలో చేపట్టాల్సిన పనులపై సమీక్ష చేశారు. నీటి సరఫరా, డ్రైనేజీ ఇతర పనుల గురించి చర్చించారు. కాలనీల్లో ఎక్కడా నీటి సమస్యలు లేకుండా చూడాలని.. ఈ పథకం కింద నిధులు వస్తున్న నేపథ్యంలో పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు.

# ఆత్మరక్షణకు తైక్వాడో దోహదం

- డ్వామా ఏఓ రామకృష్ణ

**అనంతపురం సిటీ, అక్టోబర్ 25 ప్రభాతవార్త**




తైక్వాడో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఏఓ రామకృష్ణ

ఆత్మరక్షణకు తైక్వాడో ఎంతో దోహద పడుతుందని డ్వామా ఏఓ రామకృష్ణ పేర్కొన్నారు. 42వ రాష్ట్రస్థాయి తైక్వాడో పోటీలు శనివారం ప్రారంభ మయ్యాయి. జిల్లా తైక్వాడో అసోషియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి డ్వామా ఏఓ రామకృష్ణ రాష్ట్ర తైక్వాడో అసోషియేషన్ టెక్నికల్ చైర్మన్ అఖిల్, భగత్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్రస్థాయి తైక్వాడో పోటీలలో భాగంగా తొలిరోజు సబ్ జూనియర్ క్యాడెట్ జూనియర్స్ విభాగంలో 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ టోర్నీలో విజేతలుగా నిలిచిన వారు ఆదివారం జరగనున్న రాష్ట్రస్థాయి తైక్వాడో పోటీలలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించనున్నారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పతకాలు అందించారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శాంతరాజ్, రామాంజి, తులసీ, రాజేష్, శేఖర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రన్నింగ్ పోటీలకు యర్రగుంట్ల విద్యార్థిని శ్వేత ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు, తదితరులు

**గార్లదిన్నె అక్టోబర్ 25ప్రభాత వార్త:**

పశ్చిమ గోదావరి జిల్లా, పెదవేగి నందు ఇటీవల జరిగిన అండర్19 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో యర్రగుంట్ల విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. 9వ తరగతి చదువుతున్న సి. శ్వేత ఈ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంది. ఆమె 800 మీటర్ల పరుగునందు మరియు 4 100 రిలే రేసునందు ఉత్తమంగా పరుగెత్తి రాష్ట్రస్థాయిలో వెండి పతకం సాధించింది. ఈ ప్రతిభ ఆధారంగా సి. శ్వేత జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. శ్వేత వచ్చే నెల హరియానా రాష్ట్రం నందు జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొననుంది. జాతీయ స్థాయికి ఎంపికైన విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. గురు కుమార్ మరియు పి.డి. ఏ. రమేష్ లు తెలియజేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని సి. శ్వేతను పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు ప్రత్యేకంగా అభినందించారు.

# వర్షపు నీరు చేరిన విశ్వశాంతి నగర్‌లో రెండవ రోజు అధికారులు పర్యటన



విశ్వశాంతినగర్ లో రెండవ రోజు పర్యటించిన అధికారులు

**అనంతపురం రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీలోని వరుప్ప నీరు చేరిన విశ్వశాంతి నగర్‌లో మండల అధికారులు శనివారం రెండో రోజు పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో వర్షపు నీరు నిలువ ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. అనంత అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశాల మేరకు విశ్వశాంతి నగర్ లోకి వరద నీరు రాకుండా.. ఇరిగేషన్, పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పంపుతామని ఎంపీడీవో దివాకర్ తెలిపారు. వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలకుసచివాలయంలో ఆశ్రయం కల్పించి, భోజనం వసతి కల్పిస్తున్నామని ఎంపీడీఓ దివాకర్, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి యూ.హిదయతుల్లా తెలియజేశారు. వరదలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. వెంటనే సచివాలయంలో సంప్రదించాలని ప్రజలకు అధికారులు తెలియజేశారు.

# హెవీ డ్రైవింగ్ శిక్షణకు ఎస్సీలకు అవకాశం

**అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం ఉత్తర్వుల మేరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం కింద ఎపిఎస్ఆర్‌టిసి హెచ్ఎంవి డ్రైవింగ్ శిక్షణ పాఠశాలలో హెవీ మోటార్ డ్రైవింగ్ శిక్షణ పొందుటకు అర్హత కలిగిన ఎస్సీ అభ్యర్థుల ఎంపిక కోసం శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో మొత్తం 53 మంది అభ్యర్థులకుగాను 35 మంది అభ్యర్థులు హాజరు కావడం జరిగిందన్నారు.

# వైద్య విద్యను వ్యాపారంగా మార్చకండి

మాజీ మంత్రి శైలజనాథ్



విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న మాజీ మంత్రి సాకే శైలజనాథ్

**బుక్కరాయసముద్రం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

వైద్య విద్యను వ్యారంగా మార్చడానికి కూటమి ప్రభుత్వం సిద్ధపడుతుందని మాజీ మంత్రి శింగనమల వైసీపీ సమన్వయకర్త డాక్టర్ సాకేశైలజనాథ్ అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలోని వారి ఫామ్‌హౌస్‌నందు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగ ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు పేదప్రజలకు మెరుగైయిన వైద్యం అందించాలని 17 మెడికల్ కళాశాలలను ప్రారంబించారు. ఇప్పటికే ఐదు మెడికల్ కాలేజులు పనిచేస్తా ఉన్నాయి, విద్యా అర్హత ఉన్నవారికి చదువుకోవడం జరుగుతుంది. ఐదు కాలేజులు పూర్తి అయినవి కేవలం గోడలకు పేయింటింగ్ తప్ప ఉదాహరణకు పులివెందలలో మెడికల్ కాలేజికి పూర్తి అయినది 50 సీట్లుకూడ మంజూరు అయినవి చంద్రబాబు ఆలోచనతో వారి సొంతవాళ్ళకు కట్టబెట్టడానికి ప్రవేటీకరణ చేయడానికి సిద్దపడ్డారు. మన్యంలో సరైయిన వైద్యంలేదు ఇప్పటికి గిరిజన ప్రాంతాల్లో లోడీలపై గర్బవతులను ఆసుపత్రులకు తీసుకెళ్ళుతున్నారు. ఇలాంటి ఇబ్బందులు రాకూడదనే అల్లూరిసీతారామ జిల్లాలో మెడికల్ కాలేజిని ఏర్పాటు చేశాం ఇవన్నీ మీరు అమ్మడానికి సద్దపడ్డారు, కేవలం కొన్ని వేలకోట్ల రూపాయలు మంజూరు చేస్తే మెడికల్ కాలేజ్‌లు అన్ని పూర్తిఅవుతాయన్నారు. అన్నీ పనిచేస్తాయి, ప్రవేటీకరణచేయద్దుఅని వైసీపీ గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యపరచి సంతకాలు సేకరణ జరుగుతోంది, కూటమి ప్రభుత్వనికి ఓటువేసినవారుకూడ సంతకాలు పెడుతున్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పారు ప్రజల ఆస్తులను కాపాడేందుకు వైసీపీ ఎంత వరకైయిన పోరాడుతుంది. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకోసం పనిచేయాలన్నారు. కోటి సంతకాలతో గవర్నర్ ను కలవబోతున్నాం మెడికల్ కాలేజులు ప్రభుత్వ ఆదీనంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు నార్పల సత్య నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ నాగరత్నమ్మ, మండల కన్వీనర్ గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, పూల ప్రసాద్, గార్లదిన్నె నారాయణరెడ్డి, సర్పంచు పార్వతి, పూలనారాయణస్వామి, ముసలన్న, రాధమనోహర్‌రెడ్డి, బండ్లపల్లి ప్రతాఫ్‌రెడ్డి, రోటరీపురం నాగ తోపాటు నియోజకవర్గంలోని ఆరు మండలాలనుండి వివిధ కమిటీల సభ్యలు వైసీపీ నాయకులు తదితిరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలి

- సాకే భాస్కర్ జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్




పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రాప్తాడు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

విద్యార్థులు ఇప్పటినుంచే శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం అలవాటు చేసుకోవాలని దాని ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని జెవివి రాష్ట్ర అడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక రాప్తాడు మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏపీ మోడల్ హైస్కూల్లో ప్రిన్సిపాల్ ఎస్. అంజలీదేవి అధ్యక్షతన ఎన్.ఎం.ఎం.ఎస్ ఉచిత పుస్తకాల పంపిణీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించడం వల్ల నిజాన్ని మాత్రమే నమ్మగలుగుతారని. అభిప్రా యాలను, అపద్దాలను నమ్మరని దానివల్ల మీ వ్యక్తిత్వం మెరుగుపడుతుందని ఆయన అన్నారు. జనవిజ్ఞాన వేదిక విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనను, సృజనాత్మకతను పెంపొందించడానికి కృషి చేస్తుందని జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరరాజు అన్నారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందిం చాలననే లక్ష్యంతో గత 35 సంవత్సరాలుగా విద్యాసంస్థలలో కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రతి సంవత్సరం చెకుముకి సంబరాలను నిర్వహిస్తుందని దీని పట్ల విద్యార్థులు మంచి స్పందన కనబరిచారని ఆయన తెలియజేశారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ కోసం అప్లై చేసిన విద్యార్థులకు ఉచిత మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు కె. శివానంద, కె. మధుసూదన్, బి. గంగాద్రి పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటికరణకు వ్యతిరేకంగా జరిగే

# ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయండి



పోస్టర్లు విడుదల చేస్తున్న వైఎస్ఆర్సిపి నాయకులు

**కూడేరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మంగళవారం రోజున ఉరవకొండలో జరుగు మెడికల్ కాలేజీ ప్రవేటికరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమ ర్యాలీని జయప్రదం చేయాలని రాష్ట్ర ఎంపీపీల సంఘం కార్యదర్శి, కూడేరు మండల ఎంపీపీ నారాయణ రెడ్డి శనివారం మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జి విశ్వేశ్వరరెడ్డి ఆదేశాలమేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 28వ తేదీన ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ర్యాలీ పోస్టర్లను విడుదల చేసినట్లు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో దాదాపు 17 మెడికల్ కాలేజీలకు రూ.8500 కోట్ల వెచ్చించి నిర్మించిన వైద్య కళాశాలలు ఈరోజు ప్రైవేటీకరణ చేయడం దారుణమని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ధనాన్ని వారి ప్రచార ఆర్భాటాలకు వేలకోట్లు వృధా చేస్తోందన్నారు. అటువంటిది ఎంతోమంది పేద విద్యార్థులకి ఉపయోగపడే ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్మాణానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండల అబ్జర్వర్ ట్రేడ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్, విద్యార్థి విభాగం జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంజునాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, సర్పంచ్ రంగారెడ్డి ధనుంజయ, ఓబులేసులు, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డే గంగాధర్, నాయకులు తోపుదుర్తి రామాంజనేయులు, రామదుర్గం కిష్టప్ప, రమేష్ నాయక్, శంకర్ నాయక్, బోయ నరేష్, కోఆప్షన్ మెంబర్ సర్దార్, రాజన్న గౌడ్, సంజీవ్, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగ అవకాశాలు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని మైనార్టీలు(ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు, బౌద్ధులు, పార్సీలు, జైన్లు) ఆసక్తి గల వారు జర్మనీలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ఎస్‌డిసి), ఓఎంసిఏపి, ఐఇఎస్ సహకారంతో పంపడం జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫారాలు సంబంధిత వెబ్‌సైట్‌లో ఉన్నాయని కార్యనిర్వహణాధికారి ఎ.జగన్‌మోహన్‌రావు తెలిపారు. ఇతర వివరాలకు 9988853335, 8712655686, 8790117279, 8790118349లో సంప్రదించాలని కోరారు.

నిరర్థక ఆస్తులు తగ్గించి

# బ్యాంకు అభివృద్ధికి కృషి చేయండి

ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనాథ్ రెడ్డి



శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనాథ్ రెడ్డి

**అనంతపురం వైద్యం అక్టోబర్ 25 ప్రభాతవార్త**

ప్రతి ఒక్క బ్యాంకు ఉద్యోగి తమ పరిధిలో నిరర్థక ఆస్తులను తగ్గించి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని ఆప్కాబ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనాథ్ రెడ్డి సూచించారు మూడు రోజులపాటు స్థానిక ఆర్డిటి ఆడిటోరియంలో కర్నూలు కడప అనంతపురం జిల్లాలలోని సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బంగారు నగలు తాకట్టుపై రుణాలు విరివిగా ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే పరపతి వ్యాపారం కాకుండా పరపతేతర వ్యాపారం కూడా చేయాలని, ప్రతి సిబ్బంది కష్టపడి పనిచేసే తమ సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. అనంతరం ఎడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సిబ్బంది శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ అభ్యసించిన విద్యను తమ సంస్థల్లో ప్రవేశపెట్టి సంస్థల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈవో సురేఖ రాణి, లక్నో నుంచి విచ్చేసిన శిక్షకులు శిఖా త్రిపాఠి డిజిఎంలు రాంప్రసాద్, సుఖదేవ బాబు, విజయ్చంద్రారెడ్డి డిపిడిఎం తేజస్విని, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# ముగిసిన సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు



శిక్షణ కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

శుక్రవారం నుండి జిల్లా సైన్స్ కేంద్రంలో డివిషన్ వారీ సైన్స్ ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. శిక్షణ తరగతుల్లో జాతీయస్థాయిలో వికసిత్ భారత్ 2047లో భాగంగా వికసిత్ భారత్ బిల్డ్‌స్టోన్-2025 పాఠశాల స్థాయిలో విద్యార్థుల కోసం జరుగుతున్న సైన్స్ కార్యక్రమంపై ప్రాజెక్టుల రూపకల్పన, నూతన ఆవిష్కరణల ఆవశ్యకత, ప్రాజెక్టులను సమర్పించే విధివిధానాలు హాజరైన సైన్స్ ఉపాధ్యాయులకు తెలియజేశారు. వికసిత్ భారత్ 2025 సైన్స్ కార్యక్రమంలో ప్రతి ఉన్నత పాఠశాల నుండి కనీసం మూడు ప్రాజెక్టులను అప్లోడ్ చేయాలని సూచించారు. ఇందులో భాగస్వాములు చేస్తూ రైపర్ కళాశాల నుండి ఎస్వీ డిగ్రీ కళాశాల నుండి, సివి రామన్ ఇంజనీరింగ్ కళాశాల తాడిపత్రి నుంచి ఎంపిక చేసిన విద్యార్థులను శిక్షణ ఇచ్చేందుకు సహాయం చేసేందుకు నియమించారు. మొత్తం 132 మంది సైన్స్ ఉపాధ్యాయులు, 42 మంది స్టూడెంట్ మెంటార్స్ పాల్గొన్నారు. ఈ బిల్డ్ థాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యా శాఖాధికారి ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష అదనపు సమన్వయకర్త శైలజ, సైన్స్ సెంటర్ క్యురేటర్ బాలమురళీ కృష్ణ, రిసోర్స్ పర్సన్స్ మేడా ప్రసాద్, సూరిబాబు, అనంతపురం డివిషన్ సైన్స్ ఉపాధ్యాయులు, రైపర్, ఎస్వి డిగ్రీ కలశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలం విజేత మండల సమైక్య నందు వర్క్ షాప్



సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న అధికారులు

**కూడేరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో ఫార్మాలిజషన్ అఫ్ మైక్రోస్ వర్కుషాప్ ఆన్ ఉద్యాన రిజిస్ట్రేషన్ రాంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్మాల్ స్కేల్ ఇండస్ట్రీ డైరెక్టర్, కె.రాజశేఖర్‌రెడ్డి, ఐపిఓ నిశాంత్ వారి సిబ్బంది. ఏపీఎం దేవానంద్ ఫిలిప్సన్, సిసిఎస్, వివోలు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ఎల్ కాఫర్ కేబుల్ దొంగలించిన 12 మంది దొంగలు అరెస్ట్

- 40 వేల రూపాయలు విలువ చేసే కాఫర్ వైరు , ట్రక్కు స్వాధీనం



అరెస్టు చేసిన దొంగలను చూపుతున్న టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్

**అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 25 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందర భూమి లో వున్న 40 వేలు రూపాయలు విలువ చేసే కాఫర్ కేబుల్ వైరు ను త్రవ్వి దొంగలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోమని బిఎస్ఎన్ఎల్ సబ్ డివిజనల్ ఆఫీసర్ వై, గంగాధర్ రెండో పోలీస్ స్టేషన్లో ఆదివారం సీఐ శ్రీకాంత్ యాదవ్ కు ఫిర్యాదు చేశారు. పిర్యాదు పై కేసు రిజిస్టర్ చేయడమైనది సిఐ శ్రీకాంత్ యాదవ్ చెప్పారు. ఫిర్యాదు అందిన వెంటనే దర్యాప్తు మొదలుపెట్టిన రెండో పోలీస్ స్టేషన్ పోలీసులు సదరు కాఫర్ కేబుల్ వైరు దొంగలించిన 17 మంది వ్యక్తులలో 12 మందిని ఆదివారం అరెస్ట్ చేసి రిమాండు పంపామని సిఐ చెప్పారు. కేబుల్ దొంగతనం చేసిన వారిలో అంబేద్కర్ కోనసమ జిల్లా అమలాపురం గ్రామానికి చెందిన మేముల ఉదయ్ భాస్కర్, వేముల ఏసు బాబు, వేముల శివ నారాయణ, నక్క తిరుమల శ్రీనివాసులు, వేముల వేంకటాద్రి, గుజ్జ దుర్గారావు, గుజ్జ శీను, వయస్సు, గాలి రాజు, గాలి చంటి, వేముల సుబ్బరాజు, గుజ్జ సింహాద్రి, చల్లా దుర్గా రావు, వీరందరూ ఒకే జిల్లా ఒకే గ్రామానికి చెందిన ఐకమత్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి దొంగ దనాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నాడు వీరందరిని అరెస్ట్ చేసినట్లు చేయి చెప్పారు.

# సేంద్రియ ఎరువులు వాడకం వల్ల అధిక దిగుబడులు

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

జాతీయ సేవ పథకంలో భాగంగా స్థానిక ఎస్వీ డిగ్రీ, పిజి కళాశాల వాలంటీర్లు కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆదేశాల మేరకు యూనిట్ 1 జాతీయ సమైక్య శిబిరాన్ని ఆలమూరు గ్రామ సర్పంచ్ జి.సౌమ్య ఆధ్వర్యంలో నాల్గవ రోజు కార్యక్రమంలో బాగంగా శనివారం రోగులకు చికిత్స తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివిధ రకాల వ్యాధులపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించి అనంతరం పంటపొలాల్లో రైతులు పాటించవలసిన మెళకువలు సహజ ఎరువులు వాడకం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పిఓలు జి.ఆనంద్ బాబు, టి.సుదర్శన్ రెడ్డి వాలంటీర్లు, కృతిక, నవిత, గౌతమి, గీతాంజలి, షర్మిల, మల్లీశ్వరి, నవ్య, ప్రవీణ్, ప్రకాష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలక్రిష్ణపై జగన్ స్థాయి మరచి మాట్లాడారు

- జగన్‌కు టీడీపీ, బాలక్రిష్ణ అభిమానులు తగిన బుద్ధి చెబుతారు
- 27మందికి రూ.19లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ
- త్వరలో అనంతకు ఫార్మా హబ్ రాబోతోంది



సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం, అక్టోబర్ 25, ప్రభాతవార్త**

హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పై జగన్ రెడ్డి తన స్థాయి మరిచి మాట్లాడారని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 19వ విడుతలో భాగంగా మొత్తం 27మందికి 19 లక్షల రూపాయల చెక్కులు అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానమని.. అందుకే ఇప్పటివరకు 4కోట్ల రూపాయల సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ వైద్య సేవలు అందని వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లాకు రెండు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. దీని ద్వారా రెండు లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. సోలార్, విండ్, డిఫెన్స్, ఆటోమొబైల్ రంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. అనంతపురంకి ప్రత్యేకంగా ఫార్మా హబ్ ఏర్పాటు చేయాలని కోరామని.. త్వరలోనే అనంతపురంకు ఫార్మా హబ్ రాబోతుందని చెప్పారు. గతంలో హైదరాబాదులోనే అభివృద్ధి కేంద్రీకృతం అయిందన్న అభిప్రాయం ఉందని.. అందుకే ఇప్పుడు ప్రతి జిల్లాలోనూ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడం ఒక గొప్ప పరిణామమని.. దీని ద్వారా 87 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని ఇందులో భాగంగానే మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియాలో, ముఖ్యమంత్రి చంద్రబాబు దుబాయ్ లో పర్యటిస్తున్నారన్నారు. అక్కడ ఎంతోమంది పారిశ్రామికవేత్తలను, యూనివర్సిటీల ప్రతినిధులను కలుస్తున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఏ రోజు ఒక్క ఎకరానికి కూడా డ్రిప్ ఇచ్చిన పాపాన పోలేదని... ఏడాదిలోని లక్ష ఎకరాలకు డ్రిప్ ఇచ్చామన్నారు. ఉరవకొండలో కమ్యూనిటీ డ్రిప్ ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. హంద్రీనీవా కాల్వ సామర్థ్యాన్ని 1800 నుంచి 3800 క్యూసెక్కులకు పెంచుతున్నట్లు చెప్పారు. త్వరలోనే డంపింగ్ యార్డ్ లో చెత్తను పూర్తిస్థాయిలో క్లియర్ చేస్తామన్నారు. వర్షం వల్ల కాలనీల్లోకి పెద్ద ఎత్తున నీరు వస్తోందని.. దీనికి శాశ్వత పరిష్కారం చూపించబోతున్నట్లు చెప్పారు. డ్రైనేజీలు కూడా పూర్తిస్థాయిలో నిర్మిస్తామన్నారు. అసెంబ్లీలో బాలకృష్ణ మాట్లాడిన మాటల్లో ఏం తప్పు ఉందని దగ్గుపాటి నిలదీశారు. జగన్ రెడ్డి ఒక మాజీ ముఖ్యమంత్రి అన్న కనీస స్పృహ లేకుండా ఆయన పై వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రజలు ఇప్పటికే 11 సీట్లకు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా ఉండవన్నారు. ఎమ్మెల్యే బాలక్రిష్ణ అభిమానులతో పాటు టీడీపీ శ్రేణులు జగన్ కు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు.

# సజావుగా స్టాండింగ్ కమిటి సమావేశం



స్టాండింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వసీం

**అనంతపురం అక్టోబరు 25 ప్రభాతవార్త**

స్థానిక నగరపాలక సంస్థలోని మేయర్ ఛాంబర్‌లో శనివారం నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశం సజావుగా జరిగింది. స్టాండింగ్ కమిటీ ఛైర్మన్, నగర మేయర్ మహమ్మద్ వసీం అధ్యక్షతన నగర కమిషనర్ బాలస్వామి పర్యవేక్షణలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ సభ్యులు నగరంలోని పలు ప్రాంతాల్లో వీధిలైట్లు, మురికి కాలువలు, కుక్కల బెడదకు సంబంధించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ త్వరితగతిన సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇటీవల నగరంలో భారీగా కురిసిన వర్షం వల్ల వివిధ ప్రాంతాల్లో చెట్లు విరిగి పడడం, మురికి కాలువలు నిండి రోడ్లపైకి మురికి నీరు రావడం పట్ల అధికారులు చేపట్టిన చర్యలపై కమిటి సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులకు సంబంధించి అజెండాలో పొందుపరచిన అంశాలకు కమిటీ సభ్యులు ఆమోదముద్ర వేశారు. ఈ సమావేశంలో స్టాండింగ్ కమిటీసభ్యులు గూడురు మల్లికార్జున, రామంజినమ్మ, దేవి, జయలలితతో పాటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు షాకీర్, చంద్రశేఖర్, ఆరోగ్య అధికారి బి.ఎల్.నరసింహ, ఏసీపి నీరజాక్షి తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ మహాకవిసమ్మేళనం కవితలకు ఆహ్వానం

**అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో**

రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అనంతపురము కేంద్రంగా నవంబర్ 30న జరగబోవు తొమ్మిదవ రాయలసీమ మహాకవిసమ్మేళనం కోసం కవులు తమ కవితలను పంపాలని వేదిక సమన్వయకర్త డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ ప్రసిద్ధ ప్రదేశాలు, అంశం నేపథ్యంగా కవితలు ఉండాలని, కవుల పేర్ల నమోదుకు నవంబర్ 15 చివరి తేది అని తెలిపారు. డల్లాస్ ఏరియా రాయలసీమ అసోషియేషన్ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దాదాపు 200 మంది కవులకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని కవులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9963917187 సంప్రదించాలని కోరారు.


## బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా అనంతపురం టౌన్‌లో డోన్ నెంబర్ 1-1-26 2,3 రోడ్డులో నివశిస్తున్న దేరంగుల లక్ష్మి డాటర్/ఆఫ్ డి.అక్కులప్ప అను వారు తమ హక్కు అనుభవంగల ఈ క్రింది షెడ్యూల్ ప్రాపర్టీని ధనలక్ష్మి ఎంఏసిసి సొసైటీ లిమిటెడ్, శారద నగర్, అనంతపురంలో ఆయకం ఉంచి రుణముగా పొందవలెనని అనుకొన్నారు. అయితే కింద షెడ్యూల్ ప్రాపర్టికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ డేట్ 20-09-2018 వైడ్ డాక్యుమెంట్ నెంబర్ 11363/2018 డి.లక్ష్మి పేరుగల పత్రము తమ వద్ద లేదని, సదరు పత్రం పోగొట్టుకున్నానని సదరు విషయమై 3వ పట్టణ పోలీస్ వారికి ఫిర్యాదు చేసి వారి నుంచి సర్టిఫికెట్‌ను పొంది ఉన్నారని తెలిపియున్నారు. కావున ఎవరికైనా నా క్రింద షెడ్యూల్ ప్రాపర్టీ గురించి ఎలాంటి విక్రయములు గాని, తకరాదులుగాని, ఆయకాలుగాని ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు నాకు గాని లేదా ధనలక్ష్మి సొసైటీ వారికిగాని తెలుపుకొనవచ్చును.

### షెడ్యూల్

**ప్రాపర్టీ సిచ్‌వేటెడ్ ఇన్ ఆర్ డి అండ్ అనంతపురం అండ్ ఎస్ఆర్‌డి ఆఫ్ అనంతపురం రూరల్, బ్రాహ్మణపల్లి విలేజ్ ల్యాండ్ ఇన్ కూడేరు మండల్.**

| బాబు వివరాలు | సీరియల్ నెంబర్ | ఎసి | ఎసి | ప్లాట్ నెంబర్స్ |
|---|---|---|---|---|
| జిఓవిటి కుష్కి | 92 | 51.77 పైకి | - | 643,644,645,646,647 |
| జిఓవిటి కుష్కి | 93 | 134.67 పైకి | 1.45 పైకి | 648,649,650&651 |
| | | | ఎసి.0.79.50పైకి | ప్లాట్ నెంబర్ 647 |

రౌండెడ్ బై : ఈస్ట్ : 60 ఫీట్ రోడ్, వెస్ట్ : ప్లాట్ నెంబర్ 623, నార్త్ : ప్లాట్ నెంబర్ 648, సౌత్ : ప్లాట్ నెంబర్ 646

**టోటల్ ఎక్స్‌టెంట్ : 427.35 స్కైర్ యార్డ్ ఆర్ ఎసి 0.08.83 సెంట్లు**

**బెలుగూరి నాగలింగం ఎం.ఎ, బిఎల్, అడ్వకేట్ అండ్ నోటరీ, అనంతపురం. సెల్ నెంబర్ : 9440759948**

